
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

ఆదివారం | 30 | మార్చి, 2025 | పేజీలు 6




# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**జాతీయ రహదారుల నిర్మాణంతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్ ఏర్పాటు**

**భద్రాద్రి ఆలయ అభివృద్ధికి భూసేకరణ నిమిత్తం 34 కోట్ల నిధులు మంజూరు**

**ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరా**

**ఖమ్మం జిల్లాలో వివిధ అభివృద్ధి పనులపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఉగాది పర్వదినం నాడు ఖమ్మం జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ప్రజలకు, పాత్రికేయులకు, రైతాంగ సోదరులకు తెలుగు నూతన నామ సంవత్సర ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రధాన ప్రాజెక్టు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద 600 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు పూర్తి చేసి 101 కిమి కాల్వలో నీరు తీసుకొని వచ్చామని, ఆరు నెలల వ్యవధి కాలంలో 1500 క్యూసెక్కుల పరిమాణంతో రాజీవ్ కెనాల్ 9 కిలోమీటర్ల మేరకు పూర్తి చేసి సాగర్ కాల్వకు లింక్ చేసి, మొన్న సాగునీరు ఇబ్బందులు వచ్చినప్పుడు వైరా, తల్లాడ, పెనుబల్లి వెంసూర్ మండలాలతో పాటు ఎగువన పినపాక, కొత్తగూడెం, అశ్వరావుపేట నియోజకవర్గాల్లోని పంటలు కూడా కాపాడుకోవడం జరిగిందని అన్నారు. కాల్వల నిర్మాణ పనుల సవరణ అంచనాలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, దీని ద్వారా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, వైరా నియోజకవర్గాల్లో సుమారు లక్షా 20 వేల ఎకరాలు, సాగర్ క్రింద లక్షా 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, సత్తుపల్లి నియోజకవర్గంలో సుమారు 80 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాద్రి దేవాలయ అభివృద్ధికి టెంపుల్ చుట్టూ భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని, ఆగమ శాస్త్రం ప్రకారం పండితులు చెప్పినట్లు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. సీఎం మొదటి దశ క్రింద భూసేకరణకు 34 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో గతంలో నడిచే మైన్స్ కాలేజి ని ఇంజనీరింగ్ కళాశాలగా మార్చామని, జియోలజి సంబంధించి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరగా, సీఎం నిపుణులతో చర్చించి కొత్తగూడెంలో ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జిల్లా ప్రజలకు, రాష్ట్ర, దేశ ప్రజలకు ఉపయోగపడుతుందని, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని అన్నారు. కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి

- మిగతా 4లో

# ఇందిరమ్మ రాజ్యంలో... ప్రతిరోజూ పండగే...!

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకటన**



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతిరోజూ పండగ రోజే అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గడిచిన 15 నెలల కాలంలో ఇందిరమ్మ ప్రభుత్వం చేసిన పాలనపై తెలంగాణ ప్రజలందరూ సంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కావాల్సిన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతుందని తెలిపారు. మహిళల కోసం ఆర్టీసీ ఉచిత బస్సు, రూ. 500కే గ్యాస్ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు బంధుతో పాటు సన్నాలకు బోనస్ కల్పించిన ఘనత తమదేనన్నారు. ఇళ్లు లేని పేద, మధ్యతరగతి ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను విడతల వారీగా మంజూరు చేస్తూ వస్తున్నామని దీనిపై ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తాజాగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువకుల ఉపాధి కోసం రాజీవ్ యువవికాస్ పేరుతో రూ. 50వేల నుంచి రూ.4లక్షల రుణం ఇచ్చే పథకాన్ని కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గాల్లోని సుమారు 5లక్షల మందికి పైగా యువతకు ఉ పాధి దొరుకుతుందని వెల్లడించారు. ఆదివారం నుంచి ప్రారంభం కానున్న 'శ్రీ విశ్వావసు నామ' సంవత్సరంలోనూ ఇదే రకమైన పాలనను కొనసాగిస్తూ తెలంగాణ ప్రజలకు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దరిచేరుస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం

**వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్**




4లో

# జిల్లాలోనే నన్ను డిక్టేట్ చేయగల వ్యక్తి కృష్ణమూర్తి ఒక్కరే

**ఆలాంటి వ్యక్తులు ఉండబట్టే నేను ఈ స్థాయికి వచ్చా**

**కృష్ణమూర్తి విగ్రహావిష్కరణ సభలో మంత్రి తుమ్మల వ్యాఖ్యలు**



వివరాలు 6లో

# టీడిపి కార్యాలయంలో ఘనంగా 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యలయంలో పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యలయంలో ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటి సభ్యులు కేతినేని హరిష్ చంద్ర అధ్యక్షతన ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డా" వాసిరెడ్డి రామనాథం గారు, హాజరై వారి చేతుల మీదుగా కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు, అనంతరం కార్యాలయం నుండి డీ జే పాటలతో ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ సర్కిల్ లోని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి తిరిగి కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది, డాక్టర్ రామనాథం గారు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ గారు ఇదే రోజు మార్చి 29న 1982లో టిడిపి పార్టీని స్థాపించి 9 నెలల్లోనే 294 అసెంబ్లీ సీట్లలో 202 గెలుచుకొని పార్టీని అనతి కాలంలోనే ప్రభుత్వాన్ని చేపట్టడం వారికే సాధ్యం అయిందని అన్నారు, రూ. 2కే కిలో బియ్యం, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు, పింఛన్లు వంటివి పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మహిళలకు రాజకీయాల్లోనూ తండ్రీ ఆస్తిలో వాటా ఇచ్చి అనేక కొత్త పథకాలతో పలు సంస్కరణలు తీసుకొచ్చిందని, పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు 10 సార్లు ఎన్నికలు జరగగా అందులో 6 సార్లు అధికారం చేజిక్కించుకుందని గర్వంగా తెలిపారు, అనంతరం పార్టీ కోసం శ్రమించిన సినియర్ కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం చేసి, మరియు కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం చేయటం జరిగింది, ఈ కార్యక్రమంలో గుత్తా సీతయ్య, మంద వెంకటనారాయణ, చుండూరు రాజేశ్వరి, మల్లెంపాటి అప్పారావు, మేకల సత్యవతి, మీగడ రామారావు, మందపల్లి రజిని, చంద్ర రవికుమార్, నల్లమల రంజిత్, అబ్దుల్ మజీద్ పాలడుగు కృష్ణ ప్రసాద్, చింతనిప్పు నాగేశ్వరరావు, నాగండ్ల లక్ష్మణ్, తీగుళ్ల రమణ, మురళి, బాతరాజు కనకయ్య, గుండెపిన్ని నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్, తాడిశెట్టి స్వాతి, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మే డే సందర్భంగా అందించే పురస్కారాల కొరకు నామినేషన్ ఫారాలను సమర్పించాలి

### ఉప కార్మిక కమీషనర్ విజయభాస్కర్ రెడ్డి

### ఏప్రిల్ 10లోగా నామినేషన్ ఫారాలను సమర్పించాలి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** మే డే సందర్భంగా అందించే శ్రమ శక్తి, పారిశ్రామిక ఉత్తమ యాజమాన్య పురస్కారాల కొరకు ఏప్రిల్ 10 వ తేదీలోగా నామినేషన్ ఫారాలను సమర్పించాలని ఉప కార్మిక కమిషనర్ కే. విజయభాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికుల కృషిని గౌరవించడం, సుహృద్భావ పారిశ్రామిక సంబంధాలను ప్రోత్సహించడం కోసం కార్మిక శాఖ ద్వారా ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో నిర్వహించే మే డే ఉత్సవం ఈ ఏడాది కూడా 2025 మే 1వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు, ఈ సందర్భంగా కార్మికుల సంక్షేమం కోసం విశిష్ట సేవలు అందించిన కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకులకు ప్రతిష్టాత్మక శ్రమ శక్తి పురస్కారాలు ప్రదానం చేయబడతాయని, ట్రేడ్ యూనియన్లతో, కార్మికులతో సఖ్యతను పరిరక్షించి, రాష్ట్ర ప్రగతికి విశేషంగా సహకరించిన చిన్న, మధ్య, పెద్ద తరహా పారిశ్రామిక యాజమాన్యాలకు ఉత్తమ యాజమాన్య పురస్కారాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు, యాజమాన్యాలు ఖమ్మం ఉప కార్మిక కమీషనర్ కార్యాలయం నుండి నామినేషన్ ఫారాలు పొంది, సంబంధిత పత్రాలతో కలిపి ఏప్రిల్ 10వ తేదీ లోపు తిరిగి సమర్పించాలని, నామినేషన్ ప్రక్రియ, ఇతర వివరాల కోసం ఖమ్మం ఉప కార్మిక కమిషనర్ కార్యాలయంలో సంప్రదించాలని ఉప కార్మిక కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు : మాజీ ఎంపీ నామ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఉగాది పర్వదినం సందర్భంగా శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మీడియాకు ఒక ప్రకటన విదుదల చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని ఆయన పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాషా గౌరవం, సంస్కృతి పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలుగాలని అభిలషించారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటా శాంతి, సమృద్ధి, ఆనందాన్ని తెచ్చిపెట్టాలని కోరుకుంటూ, మరోసారి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# అహ్మద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తోఫా పంపిణీ



**తల్లాడ, మార్చి 29 (ప్రజాజ్యోతి న్యూస్) :** రంజాన్ పర్వదినం సందర్భంగా తల్లాడ మండలంలో ముస్లిం సోదరులకు శనివారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. తల్లాడ పట్టణానికి చెందిన షేక్. అహ్మద్ జ్ఞాపకార్థం ఆయన కుమారులు షేక్. అక్బర్, షేక్. ఖదీర్ పాషా కుటుంబసభ్యుల సహకారంతో (అహ్మద్ చారిటబుల్ ట్రస్ట్ ) ఆధ్వర్యంలో 500కుటుంబాల ముస్లిం సోదరులకు పంపిణీ చేశారు. తల్లాడ, నారాయణపురం, మల్లవరం, వెంకటాపురం, ఎన్టీఆర్ కాలనీ ముస్లిం సోదరులకు షేక్ అహ్మద్ కుమారుడు అక్బర్, మనువడు జానీపాషా చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో అహ్మద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ గ్రామాలతో పాటు తల్లాడ మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులందరికీ పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా తల్లాడ మండల ప్రజలకు వారు ప్రత్యేక రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సదర్ షేక్ మస్తాన్, నాయర్ సదర్ షేక్ మెహారాజ్, గాలిబు, మజార్, షేక్ యూసుఫ్, ఆయా గ్రామాల ముస్లిం మత పెద్దలు బహుదూర్, కమాల్, ముస్తఫా, సైదా, పాల్గొన్నారు.

## కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అన్నదానం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఖమ్మం మూడో ప్రాంత పరిధిలోని కాల్వ ఒడ్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రతిరోజు నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ నిర్వాహకుడు నల్లమల్ల రంజిత్ కి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ అన్నదాన కార్యక్రమానికి కూరపాటి వెంకటేశ్వర్లు స్వయంగా హాజరై పలువురు పేదలకు అన్నదానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్తా సీతయ్య నల్లమల్ల రంజిత్ గుండె పిన్ని నాగేశ్వరావు తాళ్లూరి శ్రీనివాసరావు,తాడిశెట్టి స్వాతి,రంగిశెట్టి మంగమ్మ,ఝాన్సీ,డివిఎస్ నారాయణ, రమణ, శౌలం లావణ్య, కృష్ణమాచారి, రత్నకుమారి, విజయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంగనవాడిల్లో ఉగాది విశిష్టత తెలిపిన సూపర్వైజర్ సుజాత



**కల్లూరుద, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని ముచ్చవరం గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ఉగాది పండుగ విశిష్టత గురించి చంద్రుపట్ల సెక్టార్ సూపర్వైజర్ సుజాత తల్లుల పిల్లలు ఆధ్వర్యంలో పండగ విశిష్టత గురించి తెలియజేయడం జరిగినది.షడ్రుచులతో మంచి చెడుల మధ్య కలిసి మెలిసి ఉండాలని పిల్లల్లో పండగ వాతావరణాన్ని కలగజేసి ఉగాది ప్రత్యేకతను తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రుపట్ల సెక్టార్ సూపర్వైజర్ సుజాత అంగన్వాడీ టీచర్లు శైలజ వరలక్ష్మి జ్యోతి, సులోచన ఆయాలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ జిల్లా అధికారులకు సన్మానం



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జిల్లా విద్యుత్ శాఖ అధికారిగా గత మూడు సంవత్సరాల నుంచి పనిచేసి బదిలీపై వరంగల్ వెళ్లిన సురేందర్ కి నూతనముగా జిల్లా విద్యుత్ అధికారిగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఇనుగుర్తి శ్రీనివాసాచారి కి విద్యుత్ ఉద్యోగులు ఘనంగా సన్మానం చేశారు. సురేందర్ జిల్లాలో విద్యుత్ శాఖ అభివృద్ధికి చేసిన సేవలను అందరూ కొనియాడారు. అదే విధముగా గతంలో పనిచేసి , తలవాతి కాలంలో వరంగల్, హైదరాబాద్ లో పనిచేసి ,విశేష అనుభవం గడించి నేడు మళ్ళీ జిల్లా అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆత్మీయ అహ్వానం తెలుపుతూ విద్యుత్ శాఖను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేలా పనిచేయలాని ఉద్యోగులు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ విద్యుత్ ఉద్యోగ సంఘాల నాయకులు జిల్లా లోని డివిజనల్ ఇంజనీర్స్, కార్మికులు , ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** జిల్లా ప్రజలకు, జిల్లా కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, తీపి చేదు కలిసిందే జీవితం, కష్టం, సుఖం తెలిసిందే జీవితం. అట్టి మీ జీవితంలో ఈ ఉగాది మరెన్నో ఆనందోత్సవాలను ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.

## శ్రీ స్థంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో గోదాణా వితరణ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** శ్రీ స్థంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో ఫాల్గుణ మాస బహుళ శనివారం తో కూడిన అమావాస్య తిథి సందర్బంగా స్థానిక పెద్దలు, నగర దాల్ మిల్ మరియు మొక్కజొన్నల యజమానులు, గో ప్రేమికులు, మార్కెట్ వ్యాపారులు, మిత్రులు మరియు సేవా సమితి సభ్యుల దాతృత్వముతో రూ.70,000/-ల విలువ గల గో దాణాను వితరణ చేయడం జరిగినది. స్థానిక గొల్లగూడెం లోని ఓం శ్రీకృష్ణ గోశాల వారికీ రూ.56,000/-ల విలువగల తవుడు, పెసర, కంది, బొబ్బర చున్నీ, కందులు, గోధుమపిండి, లాప్సి ప్రసాదమును, కూరగాయలు వగైరా, టేకులపల్లి లోని శ్రీ వెంకటేశ్వర మందిరం గోశాల కీ రూ.11,000/-ల విలువగల 5 క్వి. తవుడును, కరిగిరి లక్ష్మీ రంగ నాథ స్వామి గోశాలకు తవుడు బస్తాలను దాతల పక్షనా సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహ రావు వితరణ చేయడమైనది. ఈ సేవా కార్యక్రమం లో సభ్యులు సూరినేటి మల్లేశం, దేవరశెట్టి రామారావు, మోతుకూరి భద్రయ్య, పులిపాటి సంపత్ కుమార్, ఇమ్మడిశెట్టి నారాయణరావు, వంగవీటి శ్రీనివాసరావు, చల్లా రమేష్, సిరికొండ వెంకటేశ్వర్లు, పెనుగొండ రామ్మోహన్ రావు, చెరుకూరి రామారావు, జూలకంటి సంతోష్, రాజస్థాన్ సేవా సమాజం సభ్యులతో పాటు గోశాలల నిర్వాహకులు ఓం నారాయణ, కేసా హనుమంతరావు, చైన్ సింగ్ రాజపురోహిత్, ఆరుట్ల శ్రీనివాసాచార్యులు గార్లు పై సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంపిడీఓ సమక్షంలో పంచాయతీ షాపులు వేలం

**కల్లూరు, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** గ్రామపంచాయతీ ఆవరణంలో ఉన్న 43 షాపులకు శనివారం ఎంపీఓ సమక్షంలో వేలంపాట నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది నాలుగు లక్షల ముప్పై వేలు రాగా ఈ సంవత్సరం 4 లక్షల 85వేల రూపాయలు పంచాయతీ ఆదాయం షాపుల వలన వచ్చినదని ఎంపిఓ తెలియజేశారు. గ్రామపంచాయితి కార్యాలయము ఆదీనములో గల 43 షాపులను 2025-26 ఆర్థిక సంవత్సరమునకు ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు సంవత్సరము పాటు పాట పాడుకున్న వ్యక్తులకు షాపులను అప్పగించడం జరుగుతుందని ఆయన అన్నారు. అన్ని షాపులు కలిపి రూ. 4,85,000 ఆదాయం వచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ ఈవో, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# యస్.బి.ఐ.టి. లో ఐబియమ్ కంపెనీ క్లౌడ్, సైబర్ సెక్యూరిటీపై ప్రత్యేక శిక్షణ





**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రముఖ అంతర్జాతీయ సంస్థ ఐ.బి.యమ్. యస్.బి.ఐ.టి. లో సి.యస్.సి. మరియు ఈ.సి.ఈ. చివరి సంవత్సరం విద్యార్థులకు ఎ.డబ్లు. యస్. క్లౌడ్ మరియు సైబర్ సెక్యూరిటిపై 42 గంటల ప్రత్యేక శిక్షణను ఐ.సి.టి. అకాడమీ ద్వారా నిర్వహించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ శిక్షణలో సైబర్ సెక్యూరిటి మరియు ఎ.డబ్లు.యస్. క్లౌడ్ పై ప్రాదమిక స్థాయి నుంచి ఆధునాతన స్థాయి వరకు అవగాహన కల్పించారని, ఎ.డబ్లు.యస్. సర్వీసెస్ అయిన ఈసి2, విపిసి, ఐఎయమ్. యస్3, ఆర్డియస్ మొదలగు అంశాలపై హాండ్స్ శిక్షణను నిర్వహించారని, అలాగే సైబర్ భద్రతా రంగంలో సైబర్ దాడులు. సైబర్ నేరాలు, సైబర్ స్కాంలు వంటి సమస్యలపై అవగాహనా కల్పించారు. ఇటువంటి శిక్షణ ఐటి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకావడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి మట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా విద్యార్థులకు ఐబియమ్ మరియు ఐసిటి అకాడామి బ్యాయింట్ సర్టిఫికేషన్ జారీ అవుతాయని తెలియచేసారు. కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ శిక్షణ ద్వారా తమ భవిష్యత్తులో తమ కెరియర్ను బలోపేతం చేసుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిచజేసారు. ఈ కార్యక్రమంలో క్లౌడ్ ఆఫ్ట్ లీడ్ నల్లమల కిరణ్ మరియు సైబర్ సెక్యూరిటీ లీడ్ కాటే సాయి కిషోర్, ఐటిసి అకాడమీ రిలేషన్ షిప్ మేనేజర్ యస్.కె. గౌస్ పాషా, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, డా|| జె. రవీంద్రబాబు, డా|| యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా సెమీ ఉగాది, రంజాన్ వేడుకలు

**ఖమ్మం ప్రతినిధం, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా ఉగాది మరియు రంజాన్ పండుగ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉగాది పచ్చడిని తయారుచేసి తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందించారు. ముస్లిం విద్యార్థులు సేమియా పాయసం తయారుచేసి తమ మిత్రులకు ఇచ్చారు. మతసామరస్యానికి ప్రతీకగా పిల్లలందరూ కలిసిమెలిసి ఆటలు ఆడి , పాటలు పాడారు . అలాయ్ బలాయి జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు చిన్నతనంలోనే ఐకమత్య భావాన్ని పెంపొందించుకోవాలని , అన్ని పండుగలు కలిపి జరుపుకోవాలని , అందరూ కలిసిమెలిసి జీవిస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య, పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి నివేదిత, ప్రైమరీ , ప్రీ ప్రైమరీ ఇన్చార్జులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## త్రివేణిలో ఘనంగా పంచాంగ శ్రవణము

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** త్రివేణి పాఠశాలలో ఉగాది పండుగ సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. ఉదయమే పాఠశాల ఆవరణలో పూజానంతరం పురోహితులు పంచాంగ శ్రవణం చేయించారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు ఉగాది పచ్చడి ప్రసాదంగా ఇచ్చారు ఈ సందర్భంగా పురోహితులు ఉగాది పండుగ యొక్క ప్రాశస్త్యం మరియు షడ్రుచులు ఏ విధంగా మానవ జీవితానికి ప్రతీకలుగా ఉంటాయి అనే అంశాలను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ఉగాది పండుగ మన తెలుగు పండుగలలో మొదటిదని ఉగాది పచ్చడి స్వీకరించడం ద్వారా జీవితంలో వచ్చే అన్ని ఒడిదుడుకులను సానుకూల దృక్పథంతో స్వీకరించి ఉన్నత మానవులుగా ఎదగాలని విద్యార్థుల పట్ల ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ ఉగాది అందరి జీవితంలో అద్భుతమైన ఫలితాలను ఇవ్వాలని ఆకాంక్షించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి మన తెలుగుదనం వికసించేలా చూడముచ్చటగా పాటలు, నృత్యాలతో కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# రాజ్యాంగ పరిరక్షణే కాంగ్రెస్ లక్ష్యం

## వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్

**కారేపల్లి, మార్చ్ 29, (ప్రజా జ్యోతి) :** భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,టిపిసిసి స్టేట్ కోఆర్డినేటర్ పులి అనిల్ కుమార్ లు అన్నారు.సింగరేణి మండల కేంద్రంలోని లక్ష్మీ ప్రియ కోటక్ జర్నింగ్ మిల్ హాల్లో జై బాబు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని శనివారం పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని,తథానుగుణంగానే బావి భారత పౌరులకు కల్పించిన రాజ్యాంగాన్ని సంరక్షించడం జరుగుతుందన్నారు.కానీ నేడు భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే పనులు చేపట్టడం హేయమైన చర్య అన్నారు. బారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ,చట్టాలలో మార్పులు చేస్తూ భారతీయ పౌరులపై ఏకపక్షంగా ధోరణి అవలంబిస్తుందని అన్నారు.దీనిపై అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు గ్రామ, మండల, నియోజకవర్గ జిల్లాస్థాయిలో పాదయాత్రలు చేస్తూ భారత రాజ్యాంగ పరిరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని అన్నారు.మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో కాంగ్రెస్ నాయకులుహొాజ్యాంగం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ పాదయాత్ర పూర్తి చేసుకున్న గ్రామంలో మీటింగ్ లను ఏర్పాటుచేసిహాపాదయాత్ర యొక్క ప్రస్థానాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు.ఇలా ఒక గ్రామం నుంచి ఇంకొక గ్రామానికి పాదయాత్రలు చేబడుతూ మండల వ్యాప్తంగా ఈ పాదయాత్రను పూర్తి చేసుకోవాలన్నారు.ఇలా మండల వ్యాప్తంగా



పూర్తిస్థాయిలో రాజ్యాంగ పరిరక్షణను ఉద్దేశించి సమావేశాలు నిర్వహించి నియోజకవర్గ వ్యాప్తంగా రాజ్యాంగం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఇలా సంవత్సర కాలం పాటు కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని భారత రాజ్యాంగ ఆవశ్యకతను ఉనుముడింపజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు పగడాల మంజుల,జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,సొసైటీ చైర్మన్ దుగ్గినేని, ఇమ్మడి తిరుపతిరావు, బానోతు రామ్మూర్తి నాయక్, మాజీ జడ్పిటిసి దేవుల నాయక్, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, పెద్దబోయిన ఉమా శంకర్, మేదరతోని,ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్,కాంగ్రెస్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు ఈసాల ఛాయాదేవి,టౌన్ ప్రెసిడెంట్ పోలగాని శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు భీముడు, హీరాలా ల్,బద్రు, దూదిపాల భాస్కరరావు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత భవనాలతో సొసైటీల అభివృద్ధి

### చెన్నూరు సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు

**కల్లూరు, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలో చెన్నూరు సొసైటీ గత ఐదు సంవత్సరాల కాలంలో సాధించిన అభివృద్ధి సంతృప్తి నిచ్చిందని మహాజనసభలో సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు అన్నారు.రైతు కుటుంబంలో జన్మించిన నాకు రైతుల కష్టాలు తెలుసని అన్నారు.ఖరీఫ్,రబీ కాలంలో పెట్టుబడుల రుణాల కోసం బంగారాలను తాకట్టు పెట్టడం,వ్యాపారస్తుల నుండి అధిక వడ్డీలకు రుణాలను తీసుకొని వచ్చి పంటలకు పెట్టుబడి పెట్టి ఇబ్బందులు పడ్డారని తెలిపారు.కానీ చెన్నూరు సొసైటీ ద్వారా సకాలంలో రుణాలు ఇవ్వడంలో సఫలీకృతం కావడంతో సంతృప్తినిచ్చిందని అన్నారు.రైతులు నిర్భయంగా చెన్నూరు సొసైటీ పై ఆధారపడి వ్యవసాయం చేసుకోవచ్చని అన్నారు.చెన్నూరు సొసైటీ 1958 లో 19 మంది సభ్యులతో ఏర్పడి నేడు 7967 మంది సంఘ సభ్యులుగా మండలంలోనే అతి పెద్ద సొసైటీగా ఏర్పడిందని అన్నారు.సొసైటీని తీర్చిదిద్దేందుకు నాకు అవకాశాన్ని ఇచ్చిన ప్రతి రైతుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.చెన్నూరు అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని అందులో భాగంగా సొసైటీ అభివృద్ధికి ఐదు కుంటల స్థలాన్ని 12 లక్షల రూపాయలకు కొనుగోలు చేసి 74 లక్షల రూపాయలతో నూతన భవనాని నిర్మించి రైతులు ఇబ్బంది పడకుండా 18 లక్షల రూపాయలతో ధాన్యాన్ని నిల్వ చేసేందుకు గోదామును నిర్మించుకోవటం జరిగిందని అన్నారు.చెన్నూరు సొసైటీ ద్వారా



2549 మందికి రుణమాఫీ వర్తించిందని ఇప్పటివరకు 10 కోట్ల 42 లక్షల పదహారువేల 135 రూపాయలు సొసైటీ రైతులకు రుణాలు ఇచ్చామని,రుణమాఫీ మూడు కోట్ల 30 లక్షల 42,450 ప్రభుత్వం నుండి రుణమాఫీ వచ్చిందని ధాన్యం కొనుగోలు ద్వారా వచ్చే కమిషన్ ఎరువుల అమ్మకాల ద్వారా వచ్చే కమిషన్ సైతం సొసైటీలో లాభాలు బాటలుగా వేశానని అన్నారు.చెన్నూరు సొసైటీని అభివృద్ధి చేసి రైతుల యొక్క మనోభావాలకు తగ్గట్టుగా ఈరోజు వసతులు కూడుకున్న సొసైటీని నిర్మించుకున్నామని ఐదు సంవత్సరాల కాలంలోని రైతులకు చేసిన సేవలు నాకు సంతృప్తిని ఇచ్చాయని అన్నారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు సొసైటీ కార్యదర్శి దేవరపల్లి మురళి,పోచారం సొసైటీ కార్యదర్శి మట్టా అంజయ్య,డైరెక్టర్లు కాటమనేని వెంకటేశ్వరరావు, దేవరపల్లి భాస్కరరావు,పాలెపు పెదరామారావు,మొగిలి రాములు పరిగడుపు వెంకటేశ్వరరావు పాలకవర్గం రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో ఘనంగా ఇఫ్తార్ విందు

### విందులో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే

**కారేపల్లి, మార్చి 29, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంజాన్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుకు 80 వేల రూపాయలు కేటాయించిందని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. సింగరేణి మండల కేంద్రంలోని జామే మసీదు వద్ద శనివారం సాయంత్రం జామే మస్జిద్ సదర్ కమిటీ, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు వైరా ఎమ్మెల్యే, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ముఖ్యఅతిథిలుగా హాజరై, విందులో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 41 రోజులు దీక్ష చేసి దీక్ష విరమణ చేసిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు .కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలను, అన్ని వర్గాలను సమదృష్టితో చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ ప్రెసిడెంట్ షేక్ మునిరుద్దిన్, వైస్ ప్రెసిడెంట్ షేక్ షఫీ, ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ పాషా, సెక్రటరీ ఎండి యాకూబ్



అలీ, కోశాధికారి షేక్ సర్దార్, కమిటీ సభ్యులు షేక్ షంషుద్దీన్, పఠాన్ ఉద్దాన్ ఖాన్, కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ నాయకులు, మండల అధికారులు ఎమ్మార్వో సంపత్ కుమార్, ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్, సిఐ బి. తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్. రాజారామ్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపాదనలు పంపామని అన్నారు. పాండురంగాపురం నుంచి విష్ణుపురం రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, ఇందులో భాగంగా పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ వేస్తే భద్రాచలంకు రైల్వే కనెక్టివిటి వస్తుందని అన్నారు. అమరావతి- భద్రాచలం జాతీయ రహదారి పనులు పూర్తి చేసుకున్నామని,హైదరాబాద్ - ఇల్లెందు - భద్రాచలం జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని, భద్రాచలం- ఏటూరు నాగారం మీదుగా మహారాష్ట్రకు కూడా జాతీయ రహదారి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం నుంచి రాజమహేంద్రవరం జాతీయ రహదారి పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని నియోజక వర్గాలను కవర్ చేస్తూ జాతీయ రహదారి నిర్మాణాలకు ప్రణాళికలు చేశామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయితే ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డుగా ఉపయోగపడుతుందని, ట్రాఫిక్ సమస్యలు తగ్గిపోతాయని అన్నారు. ఉగాది పర్వదినాన ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన ఉంటుందని అన్నారు. రైతులు నిర్భయంగా ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు 3 సంవత్సరాలలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పేదలకు ఉపయోగపడే విధంగా సన్న బియ్యం ఉగాది నుండి ఇవ్వాలని నిర్ణయించా మన్నారు. గ్రానైట్ పరిశ్రమ మీద ఆధారపడే యువకులకు లాభం చేకూర్చేలా నిబంధనలు, మార్గదర్శకాలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పాత నేలకొండపల్లి రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 20 కోట్ల మంజూరు జరిగిందని అన్నారు. సన్నబియ్యం ధాన్యానికి బోనస్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేసిందని, ఎక్కడైనా గ్యాప్ ఉండి రైతులకు రాకపోతే కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మార్చి నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డిఓ నరసింహరావు, నేషనల్ హై వే మేనేజర్ దివ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందుతున్న పోలీస్ అధికారులకు సన్మానం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఈ నెల 31 న ఉద్యోగ విరమణ పొందుతున్న తొమ్మిది మంది పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందుతున్న ఎండీ. యాకుబ్, ఎస్ ఐ ఖమ్మం, ఎన్. రాము, ఎస్ ఐ ఖానాపురం హవేలి, జి. కృష్ణ రావు, ఎస్ ఐ పిసిఆర్, ఖమ్మం, ఎస్.నాగేశ్వర్ రావు, ఎ ఎస్ ఐ, సి ఎస్ బి ఖమ్మం, యు. నాగేశ్వర్ రావు, ఎ ఎస్ ఐ ఖనాపురం హవేలి, .ఎస్ కె ఖాజామియా, హెచ్‌సి ఖమ్మం త్రీ టౌన్.ఆర్. రామారావు, హెచ్‌సి కల్లూరు. డి. కృష్ణయ్య,హెడ్ కానిస్టేబుల్ ఎర్రుపాలెం.బి. వేంకటేశ్వర్లు ఏఆర్ హెడ్ కానిస్టేబుల్. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఎ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు పాల్గొన్నారు.



## బ్రిలియంట్ స్కూల్ లో ఘనంగా ఉగాది ఉత్సవాలు



**కారేపల్లి, మార్చి 29, (ప్రజా జ్యోతి) :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బ్రిలియంట్ స్కూల్ లో ఉగాది పండుగ ప్రాముఖ్యాన్ని ప్రిన్సిపాల్ మల్లెల నాగేశ్వరరావు విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో ఉగాది ఉత్సవాలు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది అంటే యుగానికి నాంది పలికిన రోజు అని, తెలుగు వారికి ఎంతో ప్రాముఖ్యం కలిగిన రోజు అని,ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి నాడు ఉగాది పండుగ జరుపుకుంటారు అని ,పంచాంగ శ్రవణం వింటారు అని,షడ్రుచుల సమ్మేళనం ఐన ఉగాది పచ్చడి లాగ జీవితంలో అన్ని ఉంటాయి అని ...అందరూ కలిసి మెలిసి ఉండాలి అని ఆయన అన్నారు.ఉగాది పచ్చడి తయారు చేసే విధానం చేసి చూపించారు...సాంస్కృతిక కార్యక్రమాలు, అలరిం చాయి. ఉగాది విశిష్టతను ఉద్దేశించి విద్యార్థులకు వక్తృత్వ పోటీలలో మాట్లాడారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు వజిమోన్, షైనీ, ఇందిర, సరోజ, జ్యోతి, నరేష్, ఉమారాణి పాల్గొన్నారు.

## కూసుమంచి లో పాస్టర్ల శాంతి ర్యాలీ

**కూసుమంచి, మార్చి 29, (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండల కేంద్రంలో మండలంలోని పాస్టర్లందరు కలిసి శాంతిర్యాలీ నిర్వహించారు. స్థానిక కూసుమంచి మండల కేంద్రంలో కూసుమంచి మండల కమిటీ సంఘ కాపరుల ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్న క్రైస్తవుల సహకారముతో గత మూడు రోజుల క్రితం దుండుగులచే హత్యగా వింపబడిన పగడాల ప్రవీణ్ పాస్టర్ మరణాన్ని నిరసిస్తూ శాంతియుత ర్యాలీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో పాలేరు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ ఈ విధముగా దుండగులు సంఘ క్షేమము, మార్పు కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న తప్పుడు మార్గంలో ప్రయాణం చేస్తున్న యువతను సరియైన మార్గములో నడిపించుట కొరకై యువతకు మంచి సలహాలు సూచనలు ఇస్తూ అనేకుల ప్రయోజనాల కొరకై జీవించుచున్న ఒక సంఘు కాపరి పగడాల ప్రవీణ్ ని అమానుషముగా హత్య చేశారని తెలిపారు. ఆధారాలు ఉన్నవి వాటిని భట్టి హత్య చేయడం యావత్ భారతదేశానికే అవమానంగా భావిస్తూ ఇటువంటివి మరల దేశంలో గాని తెలుగు రాష్ట్రాలలో గాని పునరావృతం కాకుండా ఉండాలని, వీరి మరణానికి కారణమైన దుండగులను కఠినముగా శిక్షించాలి అని ఇటువంటివి మరలా ఎవరైనా క్రైస్తవులు మీద దాడులు గాని హేయమైనటువంటి కార్యములు చేయుడము గానీ జరిగితే దానికి తగిన పరిణామాలు తప్పవు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ నుండి దైవజనులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తపరిచారు. మండలంలో పనిచేయుచున్న దైవజనులు అధ్యక్ష కార్యదర్శులు యోహాను జాన్ వెస్లీ, లూకారాజు, క్రీస్తు దాసు, కరుణ కుమారు తదితర సేవకులు పాల్గొన్నారు.




## సింగరేణి మండలంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు

**కారేపల్లి, మార్చి29, ప్రజా జ్యోతి :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు శనివారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి తో పాటు మండల పరిధిలోని కొత్త కమలాపురంలో ఘనంగా నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా నాయకులు మండేపూడి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కరణలకు తెలుగుదేశం మారుపేరుగా అభివర్ణించారు. 43 సంవత్సరాలలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పార్టీ కార్యకర్తల్లో బలంగా నిలబడిందన్నారు. నిరంతరం ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తెలుగుదేశం పాలన సాగిందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధిని మైలురాళ్లుగా మలచిన ఘనత తెలుగుదేశానికి సొంతం అన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో సైతం పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగరబోయిన శ్రీనివాసరావు, దుగ్గిన పూడి కొండలరావు, ఎలగందుల మధు, మారబోయిన రాము, రావూరి నాగేశ్వరరావు, డొంకిన రవీందర్, నరసింహారావు, వెంకటనారాయణ, బద్రు, కాసాని



లక్ష్మీనారాయణ, శేషయ్య, బందే అలీ, తన్నీరు వెంకన్న, రామకృష్ణ, సక్కు, నూకల నాగేష్, సాయిని సైదయ్య, చెరుకూరి రామారావు, వెంకటేశ్వర్లు, టిఎన్ఎస్ఎఫ్ మండలాధ్యక్షులు కొత్త వెంకట్, కృష్ణ, కమలాపురంలో దూదిపాల భాస్కర రావు ,ముప్పపరావు వెంకయ్య ,చాగంటి కోటయ్య, కేతరపు నరసింహ, చాగంటి హనుమాన్. తదితరులు పాల్గొన్నారు

## బాలల హక్కులు పరిరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత

బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో మండల ప్రత్యేకాధికారి శ్రీలత

**కూసుమంచి, మార్చి 29, (ప్రజా జ్యోతి) :** బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కూసుమంచి మండల ప్రత్యేకాధికారి శ్రీలత అన్నారు. శనివారం కూసుమంచి మండలం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో బాలల పరిరక్షణ విభాగము కౌన్సిలర్ డీ నిరోష ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీ పిల్లలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేవిధంగా బాధ్యతగా ఉండాలని సూచించారు. అనంతరం కౌన్సిలర్ నిరోష మాట్లాడుతూ 0నుంచి 18 సంవత్సరాల వయస్సు పిల్లలందరికీ సంబంధించిన విషయాలు అనగా బడిబయట పిల్లలకు, బాలికలకు, బాలకార్మికులకు, బాల్యవివాహములకు, భిక్షాటన, అక్రమ దత్తత తదితర విషయాల గురించి తెలియజేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో కూడా ఈ కమిటీలు ఏర్పాటు చేసి పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఏసీడీపీవో ఉదయశ్రీ మాట్లాడుతూ బాల్యవివాహాల నివారణకు ప్రతి గ్రామంలో అవగాహన నిర్వహిస్తున్నామని తెలిపారు. బాలలపై జరుగుతున్న అఘాయిత్యాలపట్ల ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ



బాధ్యులను చట్టానికి అప్పజెప్పి, బాలలకు న్యాయం జరిగేవిధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీలత, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ కరుణ శ్రీ, ఎస్సై నాగరాజు, సీడీపీవో ఉదయశ్రీ, మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి, మండల మెడికల్ ఆఫీసర్ కిషోర్ కుమార్, ఎంపీవో రాంచందర్ రావు, ఏపీఎం తిరుమలరావు, కౌన్సిలర్ నిరోష, బాల, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## జీళ్ళచెరువులో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీవో



**కూసుమంచిం, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కూసుమంచి మండల పంచాయతీ అధికారి రామచంద్రయ్య ప్రారంభించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీంతో జీళ్ళచెరువు పంచాయతీ లో గ్రామ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీవో రామచంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉందని, ప్రజలకు తాగునీటిని అందించాలనే ఆలోచనతో చలివేంద్రాలను ప్రతి పంచాయతీలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు సరిపడే విధంగా కుండల్లో ప్రతి రోజు తాగునీటి ఏర్పాటు చేయాలని సూచించారు. శుభ్రంగా ఉంచుకోవాలని కార్యదర్శికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అప్పారావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, కత్తి శ్యామ్, బాలబోయిన గోపి, రాంగోపాల్, సిబ్బంది గోపి రమేష్, నాగయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి తొలి పండగ ఉగాది



**కల్లూరు, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** తెలుగువారి తొలి పండగ ఉగాదిని ప్రతి ఒక్కరూ అష్టైశ్వర్యాలతో వర్ధిల్లుతూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరుతూ మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రుతువులు మారుతుంటాయని వాటితోపాటే అవి మనకు పంచిచ్చే అనుభూతులూ మారుతుంటాయని అన్నారు.అందుకే ప్రకృతి ఎప్పుడూ నిత్యనూతనంగా ఉంటుందని శిశిరంలో మోడైపోయిన చెట్లన్నీ వసంతంలో చిగుళ్లు తొడిగి కొత్త సింగారాలొలుకుతూ పచ్చగా కళకళలాడుతుంటాయని మనుషులు కూడా తమ మనసులోని చెడు ఆలోచనలను తొలగించి మంచి మనసుతో చిగురించాలని కోరారు.రుతువుల్లో వసంత రుతువు మనోహరమైనదీ ఆహ్లాదకరమైనది అందుకే సంవత్సర ఆరంభానికి దీన్నే కాలమానంగా తీసుకుని తొలిరుతువుగా చెబుతారు.అలాంటి వసంతంలో వచ్చే తొలి మాసం చైత్రం.తిథుల్లో తొలి గౌరవం పాడ్యమి.బ్రహ్మ సృష్టి ఆరంభించినది ఈ చైత్ర శుద్ధ పాడ్యమినాడే అదే బ్రహ్మపురాణం.అన్ని తొలిగా వచ్చే ఆ రోజే తెలుగువారి తొలిపండగ ఉగాది. సంవత్సర కాలం పాటు ఆనందంగా జీవించాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, కె.వి.ఆర్,తోట సుబ్బారావు, రాచబోయిన శీను,పసుపులేటి శ్రీనివాసరావు,తాండూ రాములు, రామడుగు పురుషోత్తమ చారి, శ్రీరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోనే నన్ను డిక్టేట్ చేయగల వ్యక్తి కృష్ణమూర్తి ఒక్కరే

### ఆలాంటి వ్యక్తులు ఉండబట్టే నేను ఈ స్థాయికి వచ్చా

### కృష్ణమూర్తి విగ్రహావిష్కరణ సభలో మంత్రి తుమ్మల వ్యాఖ్యలు

**తల్లాడ, మార్చి 29 (ప్రజాజ్యోతి న్యూస్) :** రాష్ట్రంలో కానీ జిల్లాలో కానీ నన్నెవరైనా దబాయించి డిక్టేట్ చేయగల వ్యక్తి కృష్ణమూర్తి ఒక్కరేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రాత్రి ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా





గుత్తా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో కృష్ణమూర్తి లాంటి వ్యక్తులు ఉండబట్టే అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ఈ స్థాయిలో ఉన్నానని గుర్తు చేశారు. కృష్ణమూర్తి మాట, మంచితనం మనందరికీ తెలుసని, ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఆయన కుమారులకు నేను అండగా ఉంటానని, వారు మీ అందరికీ అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, కొండ బాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, చైర్మన్ పొట్ల నాగేశ్వరావు, జక్కంపూడి కుమారులు జక్కంపూడి కిషోర్, రాము, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఫ్యానుకు ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య

**తిరుమలాయపాలెం, మార్చి 29, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో 20 సంవత్సరాల యువతి ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు చెప్పిన వివరాల ప్రకారం బాతుల ఉదీప తండ్రి పేరు ఉపేందర్, వయస్సు 20 సంవత్సరాలు, బీటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న యువతి మంగళ గూడెం, ఖమ్మం రూరల్ మండలం. గత ఆరు నెలల క్రితం కాలేజీలో కిందపడి తలకు బలమైన గాయం కావడంతో తలలో రక్తం గడ్డ కట్టి హైదరాబాదులోని కిమ్స్ హాస్పిటల్ నందు చేర్పించి చికిత్స పొంది, తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత మందులు వాడుతూ ఏమి గుర్తు రాక ఇబ్బంది పడుతూ, మానసికంగా బాధపడుతూ ఉండగా, గత మూడు రోజుల క్రితం తిరుమలయపాలెంలో తన మావయ్య అయిన మండల బిక్షం ఇంటికి వచ్చి ఉంటుంది. ఈరోజు



తన మావయ్య ఇంట్లో మానసికంగా ఇబ్బంది పడుతూ ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. యువతి తల్లి బాతుల ఉమా ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

# ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు..

### బిల్లుపాడు ప్రజలందరికీ నేనున్నా..

### తండ్రి విగ్రహావిష్కరణ సభలో జక్కంపూడి రాము



**తల్లాడ, మార్చి 29 (ప్రజాజ్యోతి న్యూస్) :** నేను ఇండియాలో ఉన్నా అమెరికాలో ఉన్నా మీకు ఏ సమస్యలు ఉన్న నాకు ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని జక్కంపూడి కృష్ణ మూర్తి తనయుడు జక్కంపూడి రాము అన్నారు. శనివారం విగ్రహా విష్కరణ సభలో ఆయన భావోద్వేగంతో మాట్లాడారు. 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మీ నాన్న ఏమి సాధించారని నన్ను కొంతమంది అడుగుతున్నారని, నేను తల ఎత్తుకొని చెబుతాను నా తండ్రి మంచి పేరు ప్రఖ్యాతలు సాధించారని, ఈ ప్రజలందరి అభిమానం సంపాదించారని గుర్తు చేశారు. ఆస్తులు, ఐశ్వర్యాలు అక్కర్లేదని, మా నాన్న జక్కంపూడి అని, దట్ ఇస్ మై బ్రాండ్ అని అన్నారు. దీంతో హాజరైన వారందరూ హర్షధ్వానాల మధ్య చప్పట్లు కొట్టారు.

### మండల ప్రజలకు ఉగాది, రంజాన్ పండుగ శుభాకాంక్షలు

### తెలిపిన కాంగ్రెస్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి



**కూసుమంచి, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** మండల ప్రజలకు ఉగాది పర్వదినం సందర్భంగా శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని ఆయన పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డికోరారు ఈ సందర్భంగా ఆయన తెలుగు భాషా గౌరవం, సంస్కృతి పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలుగాలని అభిలషించారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటా శాంతి, సమృద్ధి, ఆనందాన్ని తెచ్చిపెట్టాలని కోరుకుంటూ, మరోసారి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అందులో భాగంగా రంజాన్ పండుగ సందర్భంగా మండల ముస్లిం సోదరి సోదరి మణులకు ప్రత్యేకంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రెండు లారీలు ఢీకొని డ్రైవర్ మృతి



**తిరుమలాయపాలెం, మార్చి 29, ప్రజాజ్యోతి :** శుక్రవారం రాత్రి సుమారు 9 గంటల సమయంలో తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ సమీపంలో గల పాపాయిగూడెం క్రాస్ రోడ్ వద్ద వరంగల్ నుండి ఖమ్మం వైపు మట్టి లోడుతో వెళ్తున్న లారీని, ఖమ్మం నుండి వరంగల్ వైపు ఎదురుగా ఇనుపలోడ్ తో వెళ్తున్న లారీ ముందు వున్న వాహనాన్ని ఓవర్ టెక్ చేయబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకోనగా డ్రైవర్ కు బలమైన గాయాలతో పాటు కుడి మోకాలు తెగిపోవడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేసి స్థానికుల సహాయంతో వెంటనే 108 లో చికిత్స కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరీక్షించి 10:45 గం" లకు చనిపోయినాడని ధ్రువీకరించడం జరిగింది. చనిపోయిన డ్రైవర్ నంద్యాల జిల్లా, బేతంచెర్ల మండలం, తహసీల్ పేట కు చెందిన బొటిక రామ్మూర్తి అని తెలుసుకొని వారి బంధువులకు సమాచారం అందించి డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న స్థానిక ఎస్సై కూచిపూడి జగదీశ్.

## ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్



**తిరుమలాయపాలెం, 29 మార్చి ప్రజా జ్యోతి :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని కాంపాటి బాబురావు పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామం మస్జిదే ఫాతిమా మజీదులో ముస్లిం సోదరులకు శనివారం కాంపాటి బాబురావు ఇఫ్తార్ విందుని ఇచ్చారు. సుమారు 150మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంపాటి బాబు మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు బాబురావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె సలీం, రషీద్, జానీ పాషా, సలీం, నజీర్, మాసూద్, రిహన్, నభి, ఫయాజ్, మహబూబ్ పాషా ముస్లిం సోదరులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు

### కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్



**కూసుమంచి, మార్చి 29 (ప్రజా జ్యోతి) :** తెలుగు నూతన సంవత్సరాది (శ్రీ విశ్వావసు నామ సంవత్సరం) ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రజలందరికీ కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్ శుభాకాంక్షలు తెలిపారు. సామరస్య ధోరణిలో మెలగాలని సూచించే. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఆరాగిద్దాం, పంచాంగ శ్రవణం విని..అందుకు తగ్గట్టుగా ఏడాది ప్రణాళికను రచించుకుందాం. అని పేర్కొన్నారు..అన్నీ శుభాలే జరగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.